క్లుప్తంగా

ఉత్సవాలకు రూ.లక్ష విరాళం

మందస: మేజరు పంచాయతీ మందస గ్రామ దేవత ఉత్సవాల నిర్వహణకు అన్నపూర్ణమ్మ రియల్ ఎస్టేట్ సంస్థ ప్రతినిధులు రూ.లక్ష విరాళాన్ని శనివారం అందజేశారు. నంబాల కోదండరావు, కొర్ల లక్ష్మణరావు, బి.శ్రీనివాస రావులు సంయుక్తంగా ఈ విరాళాన్ని ఉత్సవ కమిటీ నాయకులకు అందించారు. కార్యక్రమంలో గిన్ని తిరుపతిరెడ్డి, చెరుకుపల్లి లక్ష్మణ మూర్తి, కొండల ఢిల్లీశ్వరరావు, ఇప్పిలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడుతో పాఠశాలలకు మహర్దశ

కంచిలి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన నాడు-నేడు కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ వచ్చిందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొల్లూరు పంచాయతీ పరిధి కర్తలి గ్రామ ఎంపీపీ పాఠశాలకు నాడు-నేడు పథకం ఫేజ్-2లో రూ.16 లక్షలు మంజూరవ్వడంతో అభివృద్ధి పనులను శనివారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, ఎంఈవో ఎస్.శివరాంప్రసాద్, మండల పార్టీ నేత ఇప్పిలి కృష్ణారావు, స్థానిక నేత పైల లక్ష్మీనారాయణ, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవ పాత్రో, జేసీఎస్ కన్వీనర్ కె.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని వివిధ గ్రామాల్లో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులను భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఎంపీడీవో కె.రామారావు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. బాలకృష్ణాపురం (మహిళ-బీసీ-డీ), బిర్లంగి(మహిళ-బీసీ-ఏ), హరిపురం(మహిళ-ఎస్సీ), కేసుపురం(మహిళ-బీసీ-ఏ), కొళిగాం(మహిళ-ఓసీ), టి.బరంపురం(మహిళ-బీసీ-ఏ) కేటగిరిల్లో ఖాళీలు ఉన్నాయన్నారు. రోస్టర్ విధానంలో ఆయా పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తిచేసిన దరఖాస్తులను 29వ తేదీలోగా తమ కార్యాలయానికి అందజేయాలని స్పష్టం చేశారు.

'సంఘాల ఆవశ్యకత తెలుసుకోవాలి'

కంచిలి: ప్రతీ మహిళ స్వయం శక్తి సంఘాల ఆవశ్యకత తెలుసుకోవాలని వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం పి.ఉమారాణి అన్నారు. మండలంలోని బూరగాం గ్రామ సచివాలయం పరిధిలో సోషల్ మొబలైజేషన్ కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంఘాల్లో చేరనివారు ఉంటే వెంటనే చేర్పించాలని సూచించారు. కార్యక్రమాల్లో సీసీ బీన పాపారావు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని వినతి

ఇచ్ఛాపురం: నియోజకవర్గంలోని క్రిస్టియన్ మైనారిటీ సభ్యుల కోసం ఒక కమ్యూనిటీ భవనాన్ని ఏర్పాటు చేయాలని క్రిస్టియన్ మైనారిటీ సెల్ వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్ కోరారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌కు క్రిస్టియన్ మైనారిటీ సంఘం సభ్యులతో కలిసి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ల సమస్యలను వివరించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

సోంపేట: మండలంలోని బుసాభద్ర సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఈఈ రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 33/11 కేవీ బుసాభద్ర స్టేషన్ మరమ్మతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దీంతో బుసాభద్ర, మాకన్నపురం, సుంకిడి, ఎం.జీ.పురం, పాత్రకొండ పంచాయతీల పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

'ఫ్యామిలీ డాక్టర్'ను వినియోగించుకోండి

కవిటి: ప్రభుత్వం గ్రామాల్లో పేదలకు ప్రతీ నెల అందించే ఫ్యామిలీ డాక్టర్ సేవలను ప్రజలంతా వినియోగించుకోవాలని రాజపురం పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ కె.శశిధర్, డాక్టర్ బి.మౌనికలు సూచించారు. మండలంలోని రాజపురం పీహెచ్‌సీ పరిధి కమలాయిపుట్టుగలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. దీనిలో భాగంగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు.

'నైతిక విలువలు అలవర్చుకోవాలి'

సోంపేట: విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకోవాలని బెనారస్ హిందూ యూనివర్సిటీ ఆచార్యులు బాలకృష్ణ దాస్ అన్నారు. మండలంలోని మామిడిపల్లి మహాత్మా యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యక్తిత్వ వికాసం శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పాతిన శేషగిరి, మాజీ సర్పంచ్ పాతిన కృష్ణమూర్తి, సంఘ అధ్యక్షుడు బొడ్డు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు వెలకట్టలేనివి


కవిటి: డి.గొనపపుట్టుగలో వలంటీర్లను సన్మానిస్తున్న ప్రకాష్ తదితరులు


ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టిలో వలంటీర్లను సత్కరిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: వలంటీర్ల సేవలు వెలకట్టలేనివని లొద్దపుట్టి సర్పంచ్ ఆశి సులోచనారెడ్డి అన్నారు. గ్రామంలోని సచివాలయంలో వలంటీర్లకు వందనం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వలంటీర్లు నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తూ సంక్షేమ సారథులుగా నిలుస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో కార్యదర్శి రామకృష్ణ, ఆశి తులసీరెడ్డి, ఉప సర్పంచ్ పితంబర్, ఆశి దాలయ్యరెడ్డి, పి.శ్రీనివాసరెడ్డి, పంది అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి: మండలంలోని పోలవరం గ్రామ సచివాలయం పరిధిలో వలంటీర్లను శనివారం సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు డి.కూర్మారావు, మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, పంచాయతీ కార్యదర్శి పి.ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.


కవిటి: బి.గొనపపుటుగలో వలంటీర్లను సన్మానిస్తున్న సర్పంచ్ ప్రకాష్ తదితరులు

కాశీబుగ్గ: పలాస మండలం అమలకుడియా సచివాలయం పరిధిలోని వలంటీర్లను శనివారం సత్కరించారు. అమలకుడియా సర్పంచ్ కొర్ల శిరీషా, వైఎస్సార్‌సీపీ నాయకుడు కొర్ల మురళీకృష్ణ ఆధ్వర్యంలో వలంటీర్లకు ప్రశంసా పత్రాలను ఎంపీడీవో రమేష్ నాయుడు చేతులమీదుగా అందించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

కవిటి: రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల పంపిణీలో గ్రామ వలంటీర్లు అందిస్తున్న సేవలు ఎనలేనివని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్ అన్నారు. మండలంలోని డి.గొనపపుట్టుగ పంచాయతీలో సర్పంచ్ బి కిరణకుమారితో కలిసి వలంటీర్లను సన్మానించారు. అలాగే బి.గొనపపుట్టుగ సచివాలయంలో సర్పంచ్ బద్రి ప్రకాష్ గ్రామ వలంటీర్లను సత్కరించారు. కార్యక్రమాల్లో బెందాళం జయప్రకాష్, ఎంపీటీసీలు పిరియా కృష్ణారావు, చందాన పూర్ణ తదితరులు పాల్గొన్నారు.


టెక్కలి: పోలవరంలో వలంటీర్లను సన్మానిస్తున్న నాయకులు


కాశీబుగ్గ: అమలకుడియాలో వలంటీర్లను సన్మానిస్తున్న దృశ్యం

సంక్షేమ పథకాలు సక్రమంగా అందించాలి


లబ్ధిదారులతో మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో గడప గడపకూ మన ప్రభుత్వం

పలాస: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందించడం సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల బాధ్యత అని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలోని 20వ వార్డు లేబరు కాలనీ, శివాజీనగర్‌లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ అంబటి మాధురి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేయడంతో పాటు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు హనుమంతు వెంకటరావు, మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, పలాస ఏఎంసీ చైర్మన్ పీవీ సతీష్, డబ్బీరు భవానీశంకర్, దుర్గాశంకర్ పండా, సవర సోమేశ్వరరావు, అంబటి ఆనందరావు, బమ్మిడి సంతోష్‌కుమార్, తూముల శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సీతారామ్మూర్తి, ఆర్ఐ అప్పలస్వామి, బోర బుజ్జి, బొమ్మాళి తాతయ్య, గార రాజారావు, గూన మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్, మంత్రి ధర్మానను కలిసిన దువ్వాడ వాణి

టెక్కలి: శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావులను వైఎస్సార్‌సీపీ నాయకురాలు దువ్వాడ వాణి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు టెక్కలి నియోజకవర్గంలోని పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులతో కలిసి స్పీకర్ తమ్మినేని, రెవెన్యూ మంత్రి ధర్మానను కలిసి మాట్లాడారు. ఆమెతో పాటు టెక్కలి ఎంపీపీ ఎ.సరోజనమ్మ, మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు తో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు ఉన్నారు.


స్పీకర్ తమ్మినేని సీతారాంను మర్యాద పూర్వకంగా కలిసిన దువ్వాడ వాణి

కార్యకర్తలకు సముచిత స్థానం


ఏఎంసీ చైర్మన్ మోహనరావుకు పదవీ ప్రమాణపత్రం అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ తదితరులు

కంచిలి: వైఎస్సార్‌సీపీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు ఆవరణలో ఏఎంసీ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. నూతన కమిటీలో పదవులు దక్కిన సభ్యులు రైతుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా(లల్లూ), రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీలు పైల దేవదాస్‌రెడ్డి, నిమ్మన దాస్, జెడ్పీటీసీ సభ్యులు ఇప్పిలి లోలాక్షి, తడక యశోద, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర యాదవ్, గుమ్మిడి రామదాసు, రౌతు విశ్వనాథం, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, వైస్ ఎంపీపీ పాలిన కామాక్షి, ఇప్పిలి కృష్ణారావు, కొల్లి ఈశ్వరరావు, తడక జోగారావు, కొణపల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా ఆస్పత్రి పనులు


పూర్తవుతున్న ఈదుపురం ప్రభుత్వ ఆస్పత్రి

ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం మండలంలోని ఈదుపురం చుట్టుపక్కల మత్స్యకార గ్రామాలతో కలుపుకొని 20 గ్రామాల ప్రజలు నివశిస్తున్నారు. ఇక్కడి ప్రజలకు వైద్యం అందని ద్రాక్షే. ఎవరికైన అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం అందాలంటే ఇచ్ఛాపురం లేదా కవిటి వెళ్లాల్సి ఉండేది. అయితే ఇప్పుడు ఆ పరిస్థితికి తెరపడనుంది. సుమారు రూ.1.85 కోట్లతో ఈదుపురంలో ప్రభుత్వ ఆస్పత్రి శరవేగంగా పూర్తవుతోంది. అన్ని మౌలిక వసతులతో జూన్ నెలాఖరు నాటికి భవనం పనులు పూర్తి చేస్తామని గుత్తేదారుడు ముద్దాడ శ్రీనివాసరావు చెబుతున్నారు. ఇప్పటికే ఈ ఆస్పత్రికి ప్రభుత్వం ఇద్దరు వైద్యులతో పాటు పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించింది. భవనం పూర్తయిన వెంటనే పూర్తిస్థాయిలో వైద్య సహాయక చర్యలు చేపడతామని వైద్యుడు వెచ్చా చలంజీ తెలిపారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- కంచిలిలో గడప గడపకూ మన ప్రభుత్వం


కంచిలి: లబ్ధిదారులకు పథకాలను వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ తదితరులు

కంచిలి: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండల కేంద్రం కంచిలి సచివాలయం పరిధిలో వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలను తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావిస్తూ పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, ఇచ్ఛాపురం ఏఎంసీ చైర్మన్ బాబూరావు, పీఏసీఎస్ చైర్మన్ గుమ్మిడి రామదాసు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, సర్పంచ్ గణప సింహాచలం, ఏఎంసీ డైరెక్టర్ డొక్కరి దాలయ్య, సచివాలయ జేసీఎస్ కన్వీనర్లు చౌదరి, ఖగయ్య తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులపై ప్రత్యేక శ్రద్ధ

కవిటి: దివ్యాంగుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలో బల్లిపుట్టుగలోని తమ స్వగృహంలో పలువురు దివ్యాంగులకు మోటరైజ్డ్ ట్రై వీలర్ స్కూటర్లను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ అధికారి కవిత పాల్గొన్నారు.

బాలికల విద్యకు ప్రభుత్వం ప్రోత్సాహం


స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్న అధ్యాపకులు

వజ్రపుకొత్తూరు రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బాలికలకు ఉన్నత విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని వజ్రపుకొత్తూరు బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తారకేశ్వర పండా అన్నారు. మండలంలోని నువ్వలరేవు, మంచినీళ్లపేట, హుకుంపేట గ్రామాల్లో ఉపాధ్యాయ బృందంతో కలిసి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా బాలికలు, తల్లిదండ్రులకు ఉన్నత విద్యపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ కళాశాలలో ప్రతిభ గల అధ్యాపకులతో నాణ్యమైన విద్య అందుతోందని తెలియజేశారు. తమ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, అర్హత కలిగిన విద్యార్థినుల నుంచి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్.శ్రీధర్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు రమణమూర్తి, చిన్నబాబు, తిరుపతిరావు, చక్రధర్, ఈశ్వర్, సురేష్, తారక తదితరులు పాల్గొన్నారు.

స్థలం ఆక్రమణపై ఫిర్యాదు


ఆక్రమణ స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

టెక్కలి: పట్టణంలో లక్ష్మణ బాలాజీ మఠానికి చెందిన స్థలం ఆక్రమణపై సంబంధిత ఈవో వీవీఎస్ నారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ రామకృష్ణతో పాటు సిబ్బంది ఆక్రమణ స్థలాన్ని శనివారం పరిశీలించి, అనధికార నిర్మాణాలను నిలిపివేశారు. ఎవరైనా ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.


నేటి నుంచి మందస గ్రామదేవత సంబరం


మందస గ్రామదేవత అన్నపూర్ణమ్మతల్లి


ఉత్సవాలకు ముస్తాబైన గ్రామదేవత ఆలయం

మందస: రాజుల కాలం నుంచి మందస సంస్థానంలో నిర్వహిస్తున్న గ్రామదేవత అన్నపూర్ణమ్మ తల్లి ఉత్సవాలు ఆదివారం నుంచి మొదలుకానున్నాయి. ఇప్పటికే ఊరుఊరంతా సంబరాల కోసం సిద్ధమైంది. ఈ నెల 28న రాత్రి గ్రామదేవతను సంప్రదాయబద్ధంగా తీసుకువస్తారు. దేవరవీధిలో అమ్మవారిని ఉంచి, ప్రతి రోజూ వీధుల్లో ఊరేగిస్తారు. మందసతో పాటు శివారులలో ఉన్న ఏడుగురు అమ్మవార్లను అక్కాచెల్లెళ్లుగా నేటికీ చెప్పుకుంటుంటారు. అన్నపూర్ణమ్మతల్లి, కిల్లమ్మతల్లి, కంచమయమ్మతల్లి, పాలపోలమ్మతల్లి, భూలోకమ్మ, పాతపట్నంతల్లి, కలువమ్మ తల్లులకు సంబరాల్లో భాగంగా ప్రత్యేక పూజలు చేస్తారు. జమీందారుల వారసుడు కల్నల్ ఛత్రపతిసింగ్‌దేవ్‌ను ఉత్సవాలకు ఆహ్వానించారు. ఐదేళ్లకోసారి నిర్వహించాల్సిన ఉత్సవాలు కరోనా సమయంలో వాయిదా వేశారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి ఇప్పటికే ఆదేశాలిచ్చారు. ఇతర ప్రాంతాల్లో ఉన్నవారంతా చేరుకుంటుండడంతో మందస కళకళలాడుతోంది.

పక్కాగా పుస్తక నిర్వహణ


అవగాహన కల్పిస్తున్న ఏపీఎం ప్రసాద్

ఇచ్ఛాపురం రూరల్: స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన పుస్తక నిర్వహణ పక్కాగా ఉండాలని వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం ఎస్.ప్రసాదరావు అన్నారు. స్థానిక మండల మహిళా సమాఖ్య భవనంలో 37 సంఘాల ప్రతినిధులకు బుక్ కీపింగ్‌పై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘానికి సంబంధించి ఆర్థిక లావాదేవీలు, రుణాల చెల్లింపులు, ఖర్చులు, బ్యాంకు నిల్వపై వచ్చిన వడ్డీల నమోదుపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రతీ గ్రామ సంఘం ద్వారా తీర్మానాలు నమోదు చేయాలన్నారు. సమావేశంలో మండల సమాఖ్య అకౌంటెంట్ మోహినీ, సీసీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించాలి'

ఇచ్ఛాపురం: స్థానిక రైలు నిలయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రైలు ప్రయాణికుల కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు రైలు నిలయంలో ఈస్ట్‌కోస్టు రైల్వే జనరల్ మేనేజర్ మనోజ్‌శర్మ, డీఆర్ఎం రింకేష్‌రాయ్‌లను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. పాతాళ సిద్ధేశ్వరాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం పేదలకు కేటాయించిన జగనన్న కాలనీలకు, పట్టణం నుంచి రాకపోకలు సాగించేందుకు ఆ మార్గంలో రైల్వే అండర్ పాసేజ్ సదుపాయంను ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. వారితో పాటు ఈస్ట్‌కోస్టు రైల్వే అధికారి రవిప్రకాష్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

వైభవంగా అసిరితల్లి సంబరాలు


బాలికల కత్తీ, డాలు విన్యాసాలు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని తేలుకుంచిలో జరుగుతున్న గ్రామ దేవత అసిరమ్మ తల్లి సంబరాలు అంబరాన్ని తాకుతున్నాయి. శనివారం అమ్మవారిని ప్రత్యేక జంగిడిలో మేళతాళాలు మధ్య ప్రజలు ఊరేగించారు. ఈ సందర్భంగా కాంతారా, భద్రకాళీ, ఒడిశా గారడీ, విశాఖపట్నం కోలాటం, డప్పుల నృత్యం, బిందెల నృత్యాలు ఆహుతుల్ని అలరించాయి. కాళీమాత వేషధారణలో కళాకారులు నాట్యమాడారు.

నాలుగేళ్లలో విప్లవాత్మక అభివృద్ధి


మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

- ఆస్పత్రుల్లో కార్పొరేట్ తరహా సేవలు
- మంత్రి ధర్మాన ప్రసాదరావు

టెక్కలి: రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా విప్లవాత్మకమైన అభివృద్ధి జరుగుతోందని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శనివారం టెక్కలిలో నిర్వహించిన ఒక కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయంలో సరికొత్త మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. గతంలో ఒక రోగి ఆస్పత్రికి వెళ్తే సరైన వైద్యం అందక అవస్థలు పడిన సంఘటనలు ఉన్నాయని, ప్రస్తుతం ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ తరహా సేవలు అందుతున్నాయని తెలియజేశారు. భవిష్యత్ తరాలు ప్రపంచంతో పోటీపడే విధంగా విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకొచ్చారని పేర్కొన్నారు. అటువంటి విద్యా వ్యవస్థ నిర్వహణపై బాధ్యతగా ఉండాలంటే కోపం ఎందుకని ప్రశ్నించారు. అన్నివర్గాల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్న పాలనపై కొన్ని పత్రికలు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మొద్దని కోరారు. టెక్కలి నియోజకవర్గం ప్రాంతంలో పోర్టు నిర్మాణానికి వేగవంతంగా చర్యలు చేపడుతున్నారని స్పష్టం చేశారు. భవిష్యత్ తరాలకు జిల్లా అభివృద్ధిని అందజేసేందుకు పక్కా ప్రణాళిక రూపొందించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేంద్ర మాజీమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, నియోజకవర్గ నాయకురాలు దువ్వాడ వాణి, ఎంపీపీలు ఎ.సరోజనమ్మ, ఎస్.శ్రీరామ్మూర్తి, సంతబొమ్మాళి జెడ్పీటీసీ పి.వసంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు


మాట్లాడుతున్న డీఎల్‌డీవో అలివేలు మంగమ్మ

కవిటి: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఫిర్యాదుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని డీఎల్‌డీవో, మండల ప్రత్యేకాధికారి ఎల్.అలివేలుమంగమ్మ అన్నారు. మండల కేంద్రంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ప్రతీ ఫిర్యాదుకు సకాలంలో పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ ఏ కారణం చేతనైనా పరిష్కారానికి అడ్డంకులు ఉంటే సరియైన కారణాన్ని వివరిస్తూ ఫిర్యాదుదారులకు సకాలంలో నివేదించాలని స్పష్టం చేశారు. అనంతరం కొజ్జీరియా గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమెతో పాటు ఎంపీడీవో పి.సూర్యనారాయణ, ఈవోపీఆర్డీ శివాజీపాణిగ్రాహి, ఎంఈవో ధనంజయ మజ్జి, ఏవో ప్రసాద్ తదితరులు ఉన్నారు.